# వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కల్లూరు ప్రతినిధి, మే 11(రిపబ్లిక్ న్యూస్)**

కల్లూరు అర్బన్ :41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 18 అడుగుల శ్రీ వీరాంజనేయ స్వామి రాతి విగ్రహం, పీఠంతో కలిపి 28 అడుగుల మహా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు కాటసాని రామభూపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించిన కాటసాని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అక్కిమి హనుమంత రెడ్డి,వార్డు నాయకులు పల్లె ప్రతాప్ రెడ్డి , గంగులు గారు,చిన్న మాధవ స్వామి,నాయుడు ,రాజు ,పామయ్య ,ఎరుకల రాజు , ఎ. మధు , భాస్కర్ రెడ్డి ,వెంకటేష్ ,అయ్యన్న ,సూర్య ప్రకాష్ రెడ్డి ,రమణ ,వడ్డే నాగరాజు,డీలర్ ఖాదర్,పర్ల తిమ్మన్న , మాబుష ,చాకలి శేఖర్ ,షరీఫ్ ,విషు మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# చిప్పగిరి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్ఓ విశ్వేశ్వర్ రెడ్డి




**చిప్పగిరి, మే, 11,( రిపబ్లిక్ న్యూస్) ౧**

చిప్పగిరి ప్రభుత్వ దర్యాప్తు అధికారి విశ్వేశ్వర్ రెడ్డి సోమవారం ఆకస్మిక తనకి చేశారు, ఆసుపత్రిని ప్రభుత్వ ఆసుపత్రుల కు ఆరోగ్య చికిత్సలు చేయించుకోవడానికి వచ్చే వారందరికీ కూడా సంతృప్తికరమైన సేవలు అందివ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి డీఎస్ఓ విశ్వేశ్వర రెడ్డి సూచించారు. . డెలివరీ, ఇంజక్షన్, ఐ ఎల్ ఆర్ రూములు, రికార్డులను పరిశీలించారు. అనంతరం హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రోగ్రాం పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డీఎస్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ కాన్పులు పెరగాలన్నారు. ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు కు సకాలంలో చికిత్సలు అందేలా చూసుకోవాలన్నారు. గర్భవతులకు ఎప్పటికప్పుడు రక్తహీనత కు గురికాకుండా సమతుల్యమైన ఆహారం తీసుకునేలా గర్భవతులకు అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలను సకాలంలో లబ్ధిదారులకు చేరేలా చూసుకునే బాధ్యత మీపై ఉందన్నారు. వైద్య అధికారి డాక్టర్ అప్రోజ్ జహన్, ఆసుపత్రి సిబ్బంది రామ్మోహన్, చంద్రకళ, ఏఎన్ఎంలు శాంతకుమారి, జయమ్మ ఆశాలు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ రంగాపురం లోజగనన్న కాలనీకి నూతన రహదారి, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయండి

**- తహసీల్దార్ కు సమస్యలతో కూడిన మెమోరాండం సమర్పించిన జగనన్న కాలనీవాసులు**

**బేతంచర్ల ప్రతినిధి,మే 11(రిపబ్లిక్ న్యూస్)**

బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామం రైల్వే గేట్ సమీపంలో ఉన్న జగనన్న కాలనీ సమస్యలు పరిష్కారం చేయాలని కాలనీవాసులు సూర్యనారాయణ, బండల భాష, బాలయ్య తాసిల్దార్ నాగమణికి సమస్యలతో కూడిన మెమోరాండం వారు అందజేశారు. బేతంచర్ల పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగమణి, ఎంపీడీవో ఫజల్ రహమాన్ మరియు నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగనన్న కాలనీ



వాసులు మెమోరాండం వారికి అందజేశారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ... మా కాలనీ సమీపంలో గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ ఉందని, దానిద్వారా ఇళ్లలోకి దుర్వాసన, నిత్యం పొగ వస్తుందని ఆ పొగ వల్ల శ్వాసకోశ వ్యాధులు వస్తాయి అని భయాందోళనకు గురవుతున్నాము అని అన్నారు. కాబట్టి ఆ డంపింగ్ యార్డ్ ను ఊరికి అవతల మార్చాలన్నారు. అంతేకాకుండా మా కాలనీకి ఉండే రహదారిని ఎన్ హెచ్, రైల్వే వారు తీసివేశారని అన్నారు. కాబట్టి మా కాలనీకి నూతన రహదారిని ఏర్పాటు చేయాలని వార న్నారు. సంబంధిత అధికారులు మా జగనన్న కాలనీ వాసుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మహిళల భద్రతపై ప్రజలలో భద్రతా అంశాలపై అవగాహన



**చౌడేపల్లి ప్రతినిధి మే 11 రిపబ్లిక్ న్యూస్**

అన్నమయ్య జిల్లా ఎస్పీ దిరాజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు చౌడేపల్లి మండలం శికారిపాళ్యం లో మహిళల భద్రతపై శక్తి టీం మరియు చౌడేపల్లి పోలీసులు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై మహిళల భద్రతకు సంబంధించిన పలు ముఖ్య అంశాలపై అవగాహన పొందారు.ఈ సమావేశంలో ముఖ్యంగా రహదారి భద్రత,డ్రగ్స్ నివారణ,సైబర్ నేరాల పట్ల అప్రమత్తత,మహిళల భద్రతకు సంబంధించిన జాగ్రత్తలపై పోలీసు అధికారులు సమగ్రంగా వివరించారు.సామాజిక మాధ్యమాలు,ఫోన్ కాల్స్,ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని హాజరైన వారికి తెలియజేశారు.అదేవిధంగా,మహిళలు ఎలాంటి ఆపద పరిస్థితులు ఎదురైనప్పటికీ భయపడకుండా వెంటనే స్పందించి సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాల్సిన విధానం గురించి వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన టోల్‌ఫ్రీ నంబర్లు,పోలీసు సహాయ సేవల వివరాలను కూడా సమావేశంలో తెలియజేశారు.మహిళల భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని,అప్రమత్తతతో వ్యవహరించడం ద్వారా అనేక నేరాలను ముందుగానే నివారించవచ్చని అధికారులు సూచించారు.ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చౌడేపల్లి సబ్ ఇన్ స్పెక్టర్ చిన్న రెడ్డప్ప,శక్తి టీం సిబ్బంది మునికుమార్ నాయక్,మణికంఠ,వీణ మరియు చౌడేపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలు చెక్పోస్ట్ సత్య ఎలక్ట్రానిక్స్‌లో మెగా లక్కీడ్రా

**కర్నూలు ప్రతినిధి, మే 11(రిపబ్లిక్ న్యూస్)**

సోమవారం రోజున కర్నూలు లోని నంద్యాల చెక్ పోస్ట్ సత్య ఎలక్ట్రానిక్ నందు మెగా డ్రిప్ అనగా మార్చి ఏప్రిల్ మే నెలలలో ఏ.సి కొన్న కస్టమర్స్ కి కార్ అండ్ ఫ్రెండును లక్కీ డ్రానీ నిర్వహించడం జరిగింది.ప్రత్యేకంగా ఏప్రిల్ మంత్ లో ఏసీ కొన్న ప్రతి కస్టమర్ ను పిలిచడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కర్నూలు జిల్లా నంద్యాల అనంతపూర్ జిల్లా ల ఏరియా మేనేజర్ మంజునాథ్ గారు మరియు కర్నూల్ బ్రాంచ్ మేనేజర్ నాగరాజ్ గారు ఇన్చార్జ్ వినోద్ కుమార్ సాయికుమార్ అండ్ కేశవరావు పాల్గొనడం జరిగింది.అనంతరం కస్టమర్ తో లక్కీ డ్రిప్ తీయడం




జరిగింది. ఈ లక్కీ డ్రిప్ ఫైనల్ విన్నర్ కర్నూల్ నగరానికి చెందినటువంటి కస్టమర్ డీ. దివ్య గోపి విన్నర్ కావడం జరిగింది. ఈ విన్నర్ కి డబల్ డోర్ ఫ్రిడ్జ్ 25 వేల నుండి 30,000 వరకు విలువ గల డబల్ డోర్ ఫ్రిడ్జ్ ను గెలుచుకోవడం జరిగింది..




అదేవిధంగా కార్ ఛాంపియన్ వచ్చేసి ఈనెల 17వ తేదీన తిరుపతి లోని కార్టూన్ సెలెక్ట్ అండ్ గ్రాండ్ రేట్స్ నందు కార్ డ్రిప్ తీయడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేన్స్ తదితరులు పాల్గొన్నారు..

# సభలు, సమావేశాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి.

**ఎస్సై మహేష్ నాయుడు.**




**ఓబులవారిపల్లి మే 11 రిపబ్లిక్ న్యూస్.**

రేణిగుంట సబ్-డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్-30 పోలీస్ యాక్ట్ రేణిగుంట డి యస్ పి ఆధ్వర్యంలో అమలు చేస్తున్నట్లు ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు పత్రికా ప్రకటనలో సోమవారం తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఈ నెల 31వ తేదీ వరకు ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని అయన తెలియజేసారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసు శాఖ నుంచి ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, దర్నాలు, రాస్తారోకలు, ర్యాలీలు, మరియు గుంపులుగా వ్యక్తులు నిర్వహించే కార్యక్రమాలు చేపట్టరాదని ఆ ప్రకటనలో ఆయన స్పష్టం చేశారు. ప్రజలు చట్టాలను గౌరవించి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నిషేధాజ్ఞలు మే 31వరకు అమల్లో ఉంటాయని యస్ ఐ తెలిపారు. విధించిన నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిం చారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని, ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అందరూ సహకరించాలని ఎస్సై మహేష్ నాయుడు విజ్ఞప్తి చేశారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు అంకురార్పణ

**కనువిందు చేస్తున్న ప్రత్యేక విద్యుత్ దీపలంకరణ -భోజనం గ్రామంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం**





**బండి ఆత్మకూరు, మే 11, (రిపబ్లిక్ న్యూస్):-**

బండి ఆత్మకూరు మండల పరిధిలోని భోజనం గ్రామంలో శ్రీ ముక్తేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవాలకు కార్యనిర్వహకులు బొల్లవరం మల్లేశ్వర రెడ్డి, ఆలయ చైర్మన్ సగినేల శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి నాగ ప్రసాద్ ల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వెల్లాలా యజ్ఞరామయ్య శర్మ వేద పండితులతో కలిసి అంకురార్పణ చేశారు. సోమవారం సాయంత్రం మూడున్నర గంటలకు గణపతి ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చకులు యజ్ఞరామయ్య శర్మ మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలలో అంకురార్పణ అనేది అత్యంత కీలకమైన మరియు తొలి శాస్త్రోక్త కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమంతోనే ఉత్సవాలకు అధికారికంగా శ్రీకారం చుడతారన్నారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్విఘ్నంగా, జయప్రదంగా జరగాలని కోరుతూ భూమాతను ప్రార్థిస్తూ పూజలు ప్రారంభించడం జరిగిందన్నారు. కాగా గ్రామంలోని అతి పురాతన ఆలయంలో శ్రీ ముక్తేశ్వర స్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఉన్న నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా శ్రీ ముక్తేశ్వర స్వామి, ధ్వజ ప్రతిష్ట, పరివార సమేత లక్ష్మీ, గణపతి విగ్రహాలను ప్రతిష్టించనున్నట్లు అర్చకులు తెలిపారు. కాగా ప్రతిష్ట మహోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు గ్రామ ప్రజల సహకారంతో గ్రామంలోని ప్రధాన వీధులతో పాటు శ్రీముక్తేశ్వర స్వామి వారి ఆలయానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక విద్యుత్ దీపలంకరణ కనువిందు చేస్తోంది.

